

# అమ్మతల్లి

ప్రయాగ
మురళీమోహనకృష్ణ

కారణం ఏమైనా కావచ్చు — తప్పు తప్పే. తప్పుచేసేది ఒకరు: దండన అనుభవించేది మరొకరు ఇదేమి న్యాయం? కాని చేసినది తప్పని తెలుసుకొన్ననాడు మాత్రం కర్తవ్యం ఏమిటో అంతరాత్మ చెప్పుతుంది. కాలం మించరాదు.

---

**అక్కడికి** దగ్గరున్న చిట్టడివి మధ్య అమ్మతల్లి వెలసినట్లు గౌరిపురంలో ఉంటున్న వారికి పూర్వుల దగ్గరినుంచీ తెలుసు.

ఏడాదంతా ఆ అడవిలోకి ఎవరూ అంతగా వెళ్లకపోయినా అమ్మతల్లి సంబరంనాడు మాత్రం నేల ఈనినట్లుంటుంది.

ఆనవాయితీ ప్రకారం ఆ ఏడుకూడా పెదనాయుడే పండుగ జరిపించడానికి పూనుకున్నాడు.

ఆ రోజే అమ్మతల్లి సంబరం. ముమ్మరంగా సాగుతున్నది. పందేలపైన బాజాలు వాయిస్తూ ముందు కొంతమంది, వారి వెనుక పూజారి నడుముచుట్టూ వేపకొమ్మలు కట్టుకొని, నెత్తిన ఇత్తడి కలశంతో, చేతుల్లో ఉన్న వేపకొమ్మలు ఊపుకుంటూ, ఎగిరిపోతున్నాడు ఒళ్లు తెలియకుండా. అతన్ని దేవత పూనిందట. అతని కాలు తాము క్రొత్తగా కొనుక్కున్న కోకలపైని పడి పావనమయిపోవాలని బారుగా పరచి కాళ్లకు మొక్కుతున్నారు చాలామంది.

చుట్టుపట్టు గ్రామాలనుంచి వచ్చి అక్కడికి చేరిన ఆ జనంలో కనకయ్యకూడా ఉన్నాడు. కనకయ్య ప్రక్కఊరిలో ఒక పెద్ద భూఖామందు దగ్గర పాలికాపుగా కుదిరినా, ఆ రోజు అక్కడికి ప్రత్యేకమైన పిలుపుమీదనే వచ్చాడు. అక్కడికి పది ఊళ్లపట్టున కనకయ్యవంటి వస్తాదుగాని, కర్రసాములో ఆరితేరినవాడుగాని లేడని ప్రతీతి. ఆ రోజు జరిగే పండుగలో అతని ప్రజ్ఞను ప్రదర్శించవలసిందిగా ఊరి పెద్ద పెదనాయుడు కోరాడు. కనకయ్య అతని మాట కాదనలేకపోయాడు.

కనకయ్య గొప్పతనం గురించి ఎన్నో మాటలు విన్నా, నాగమ్మ అతన్ని ఎప్పుడూ చూడలేదు. ఆవేళ అతన్ని చూసిన ఆడవా

ళ్లంతా ఏవేవో చెప్పుకుంటూండటం ఆమెలో ఇంకొంత ఆత్రుతను కలిగించింది. మనసులో గుబులు అణచుకొంటూ "అయితే అంత సక్కనోడా!" అనుకుంది నాగమ్మ. అలా ఆలోచిస్తూ నాగమ్మకూడా కదిలి వెళ్లుతున్నది ఆ జనసందోహంతో. నాగమ్మ పెదనాయుడి పెద్ద కూతురు. ఆమె "చుక్కలకన్నా చక్కనిది" అని ఆ వాడలోని వయసుగాళ్లందరికీ ఎరుకే. ఆమె ఒక్క చూపుకోసం తాపత్రయపడి విఫలులయినవాళ్లు అందులో చాలామంది ఉన్నారు.

ఊరేగింపు అమ్మతల్లి గుడిముందు ఆగింది.

పూజారి జోగిపోతూ తల్లి పాదాలముందు పడ్డాడు.

వరుసగా మొక్కుబడులు చెల్లించుకున్నారు ప్రజలు.

• • •

పొందూరు అత్తాకోడళ్లంచు చీరగట్టి, ఎర్రని కుంకుమ కానీ అంతమేర పెట్టుకుని, వయ్యారంగా వచ్చింది నాగమ్మ ఆట చూపుకోసం. వీరాధివీరులన్నా, కండలుతీరిన పుష్టి శరీరాలను చూడటమన్నా తెగమోజు నాగమ్మకు. ఆమె అభిరుచులు చాలా విచిత్రంగా ఉంటాయి. బలమైన శరీరాలు రెండు ద్వంద్వయుద్ధం చేస్తుంటే, ఆమె బ్రహ్మాండమైన ఆనందాన్ని పొందుతుంది. ఎవరైనా దెబ్బతిని కింద పడిపోతే, సహజంగా జాలిపడే బేల హృదయం కాదు నాగమ్మది. అవతలి మనిషి రక్తం కక్కితే 'సెబాష్' అంటుంది.

వేయి దివిటీల వెలుగుమధ్య కనకయ్య పోటీకి సిద్ధంగా నిల్చున్నాడు పులిలా. పడమటివి పెద్ద పేరుగాంచిన చౌదరిగారితో తనకు పోటీ పెట్టారు.

చుట్టూ చేరిన జనం వైపు దృష్టి సారించాడు కనకయ్య. ఠీవిగా నిలుచున్న నాగమ్మని నిలకడగా, కనురెప్ప వాల్చకుండా చూస్తూ నిలబడిపోయాడు క్షణంసేపు. ఆమె నిండైన విగ్రహం అతనికి నచ్చింది. ఆమె గుండ్రని మోము, నున్నని బుగ్గలు, బింకమైన రొమ్ములు చూస్తూ ఆటమాట మర్చిపోయాడు కనకయ్య. "కనకయ్యా రావయ్యా" అని తొడగొట్టి పిల్చాడు, చౌదరి కర్ర గిర గిర తిప్పుతూ. దృష్టి మరల్చి మీసం మెలిపెట్టి, సింగపు కొదమలా దూకాడు కనకయ్య. కళ్లు రివ్వుమని తిప్పి కనకయ్యకేసి చూసింది నాగమ్మ. "ఇతగాడేనా?" అని మనస్సులో అనుకుంది. కర్ర తిప్పడంలో కదులుతున్న కనకయ్య కండలు నాగమ్మ గుండెలను కదల్చివేశాయి. "ఎంత సక్కనోడు!" అనుకుంది నాగమ్మ గుండెల లోతుల్లో. కనకయ్య చౌదరి గుండె అదరగొట్టాడు. సరితూగలేని చౌదరి ఓడిపోయాడు. కనకయ్య ఖంగుమని నవ్వుతూ ఓరకంటితో నాగమ్మ వైపు గర్వంగా చూశాడు. నాగమ్మ నవ్వుతూ చేపలా త్రుళ్లింది. జన

# అమ్మ తల్లి

మంతా ఈలలువేసి సరదాపడ్డారు.

ఆనాటికి పండుగ అయిపోయింది.

కనకయ్య నాగమ్మను చూస్తూ లోకమే మర్చిపోయాడు.

"నాయుడోరి బొట్టిమీద కన్నేసి నట్టుందే మన్నోన్! అది మాచెడ్డ జాణ సుమా!" అని రామయ్య కనకయ్య భుజంమీద తట్టాడు.

"ఏం లేదులే తమ్ముడూ. కాని, దాని అందం కళ్లు చెదరగొడతన్నాది కదూ. ఏమంటావ్?" అన్నాడు కనకయ్య అందంగా నవ్వుతూ.

"పద, పద భోజనాలకేళయింది" అన్నాడు రామయ్య.

• • •

మరునాడు నాయుడు 'అన్నభోజీ' ఏర్పాటు చేశాడు ఊళ్లోవాళ్లందరికీ.

ఒకేసారిగా కూర్చున్న రెండు వందల మందికీ వడ్డన లోపంలేకుండా చేయటానికి కనకయ్య, రామయ్య ఇంకా చాలా మంది ముందుకు వచ్చారు. చక్రమువ నాలుగు దిక్కులా పరుగెడుతూ అన్నిటినీ సరిగా అందించాడు కనకయ్య.

అదనుకోసం ఎదురుచూస్తున్న నాగమ్మ పనికట్టుకుని వంటకాలదగ్గర కూర్చుంది. కనకయ్య కళ్లు మళ్లా చెదిరిపోయాయి. పళ్లెంనిండా అన్నం నింపుకుని నాగమ్మ వైపు చూస్తూ కనకయ్య తలుపు గుద్దేసి అన్నమంతా కింద ఒలకబోసి గాభరాపడ్డాడు.

నాగమ్మ కిసుక్కున నవ్వింది. "భలే మొగాడివే. గిర్రున కర్ర తిప్పినట్లనుకున్నావ్ గావాల?" అంది పమిటచెంగు నోట్లో కుక్కుకుంటూ. నాగమ్మ కళ్లలోకి సూటిగా



తీరిక వేళ

చిత్రం—పర్వతాల పెంచయ్య (చిత్తూరు)

చూశాడు కనకయ్య. సిగ్గుతో తలవాల్చింది నాగమ్మ గాలికి వంగిన మల్లెమొగ్గలా. కనకయ్య గుండె ఝల్లుమంది. నోట మాటరాక పళ్లెంనిండా అన్నం ఎత్తుకుని సంతర్పణలోకి పోబోయాడు.

"మావాఁ...!" తుళ్లిపడ్డాడు.

నాగమ్మ కంఠంలోని నాగస్వరం అతన్నే పిలుస్తున్నది.

"రాతిరేళ సింతతోపులో కలుసుకుందాం." కనకయ్య గుండె ఠక్కున ఆగిపోయి మళ్లా వరదలా పొంగింది. ఆమె వైపు చూశాడు.

"మాట మరిసిపోయేవు సుమా!" అంది ఆమె.

గోడవార ఎవరో కదిలినట్టయింది.

కనకయ్య గతుక్కుమని... కళ్లు పెద్దవి చేసి అలాగేనని తలూపాడు. అన్నం రావాలి అన్న కేకతో వెళ్లిపోయాడు కనకయ్య. పని పూర్తిచేసుకున్న నాగమ్మ హుషారుగా అక్కడి నుండి వెళ్లిపోయింది. ఓరకంట చూశాడొక యువకుడు ఆశగా. కనకయ్య కాబోలని భ్రమపడి అతనివైపు వాలుగా చూసి నిరాశతో గట్టిగా కొంగు దులిపి వెళ్లిపోయింది అక్కడినుంచి. యువకుని కళ్లు జిగేల్మన్నాయి.

అందం భోజనాలయేసరికి బాగా పొద్దుగూకింది. పిట్టలు గూళ్లకు చేరుకొనే వేళయింది. పండుగ భోజనాల బరువుతో ఊళ్లోవాళ్లంతా నిద్ర కుపక్రమించారు. పెదనాయుడు అలిసిపోయి పడుకున్నాడు.

• • •

కన్ను పొడుచుకున్నా కానరాని కటిక చీకట్లో, కీచురాళ్ల గీతంమధ్య, చింతతోపులో రెండు గుండెలు వింతగా స్పందిస్తున్నాయి.

"కనకయ మావాఁ..." అంది నాగమ్మ వణుకుతున్న కంఠంతో. "ఊఁ" అన్నాడు అతను, ఆమెను మరీ దగ్గరగా తీసుకుని అదుముకుంటూ. నాగమ్మ అతని బాహువుల మధ్య విలవిల్లాడిపోతూ మాట్లాడలేకపోయింది. చల్లని ఈదురుగాలి వారి మధ్య వెచ్చగా అయిపోతున్నది. అణువణువున పారవశ్యం పొందిన నాగమ్మ అత్యధికమైన సంతృప్తితో "మావాఁ... నీ కండలబలం ఇంతేనా?" అంది అతన్ని గుండెల కదుముకుంటూ. ఆమె ఊపిరి సలుపకుండా దగ్గరకు లాక్కున్నాడతను. "అమ్మో!" అంది నాగమ్మ మధురమైన బాధను గొంతుకలో మేళవించి.

"పలుకే బంగారమయినట్టు మాటాడవేం మావాఁ" అంది నాగమ్మ. అతని ముఖాన్ని రెండు చేతులతోనూ తడుముతూ, "నీది చందమామలాంటి ముఖం" అంది.

"ఉహూఁ" అన్నాడతను సగంలోనే గొంతు నొక్కేసుకుంటూ.

"తోట మొగన అలికిడవుతోంది. ఎవ్వరో ఇటే వస్తున్నారు మావాఁ" అంది నాగమ్మ

గాభరాగా.

గభిక్కున ప్రేమికులిద్దరూ విడిపోయారు. నాగమ్మ తత్తరపాటుతో సిడిపోయిన చీరెను సర్దుకుంది.

అతను పారిపోతున్నాడు.

"ఏం మగాడో—" అనుకుని నాగమ్మ వడిగా నడిచి వెళ్లిపోయిందక్కడినుంచి.

ఆ వచ్చినతను చింతతోపులో దూరడం చూసి తమలాంటివాళ్లే అయి ఉంటారని అనుకుని, గతాన్ని తల్చుకుని, భావాలబరువుతో గబగబ కలిసిపోయింది చీకట్లో.

• • •

పండుగ ఈనాములిచ్చి ఒకరొకరినే సాగ నంపుతున్నాడు నాయుడు.

తెల్లవారకముందే లేచి ఎగిరెగిరి పారిపో తున్న కొంటెదూడ పేరెట్టుకుని, కనకయ్య విడిదికి వచ్చింది నాగమ్మ.—"రాతిరేళ ఇంత సరసం ఒలకబోసినవాడే"— ఆశ్చర్యంగా చూస్తు న్నది నాగమ్మ పరిసరాలు మర్చిపోయి.

కనకయ్య కళ్లు కెంపులు రాల్చాయి నాగమ్మ వైపు చూసి. గతించిన రాత్రిని తల్చుకుని మళ్లా చిరునవ్వుతో కులికింది నాగమ్మ అతన్ని చూస్తూ. అసహ్యంగా చూశాడు కనకయ్య.

నాగమ్మ ఒళ్లు ఝల్లుమంది. చెంపమీద ఛెళ్లున చరిచినట్టయింది. పట్టు తప్పించుకుని పారిపోయింది లేగదూడ.

"ఏంత మగాడు—" అని అనుకొని పరి పెట్టుకోబోయింది. కనకయ్య కఠినమైన మాటలు "చిన్నమ్మీ... దూడ తోలుకురా" అని తల్లి వేసిన కేకలో కలిసిపోయాయి. జడిసిపోయిన లేడిలా పరుగిడిందక్కడినుంచి.

మాటలాడుదామని చేసిన ప్రయత్నం వృథా అయింది. నిట్టూరుస్తూ నిలబడి చూసింది కనకయ్యమావ పయనం.

"ఎందుకో మావ విచారంగా కనిపించాడు?" ఏదో అవ్యక్తమైన బాధ ఆమె గొంతుకలో కొట్లాడింది.

"ఏమిటో కారణం?" అనుకుంది. కన్నీరు కనులలో నిలచి అంతా కలగంపులగంలా కనిపిం చింది.

• • •

పెదనాయుడు గుండెలోని మంట ఎర్రగా రేగుతున్నది. కులాసాలేని మనసు అటూ ఇటూ పరుగులు పెడుతున్నది. కళ్ల నీళ్లు పెట్టుకుని నాయుడి భార్య గుండె దేవుకుంటు న్నది.

"ముదనష్టపుదానా... ఎంతపని జేసినావే. ఇంటి పరువు ప్రతిష్ఠ గంగలో కలిపేసినావ్" అని మొత్తుకున్నాడు నాయుడు. "ఎవుడీ పని చేసినాడు. కులంలోని వాడేనా కాదా?" అన్నాడు కోపం ముద్దగట్టినట్టున్న నాయుడు.

జవాబివ్వలేదు నాగమ్మ.

"మండిగొడ్డులా పలకవేమే?" అన్నాడు నాయుడు పళ్లు కొరుకుతూ.

# శుద్ధమధ్యాక్కరాలు

## ఆరుద్ర

ఋషుల ఇద్దరి మధ్య పోరు
ఋజుమార్గ వర్తనుడి తీరు
విషమింపజేసెనే పాపం!
విలువైన సత్యమే శాపం
'ఏషు'లబోధించె ఇతరత్ర
ఈ హరిశ్చంద్రుడి చరిత్ర
ఋషికైన అప్పుపడరాదు
ఋణమున్న మోక్షమే లేదు.

* * *

కన్యకల పరిణయ సమస్య
కారు నల్లని అమావాస్య
నూన్యాలపై అప్పుతెచ్చి
మ్యారేజి చేయడం పిచ్చి.
అన్యాయమీ శుల్కమనుచు
అడగడం తెగ పాపమనుచు
అన్యులకు తాను బోధించి
ఆశించు కట్నాల సంచి.

* * *

సర్కారు ద్రవ్యమ్ము తీసె
స్వామి కైంకర్యమ్ము జేసె
కర్కోటకుడు ఖైదుజేసె
కనుక దేవుని తిట్టిపోసె
తుర్క తానీషాకు నామం
దొడ్డ భక్తుడి పరువు క్షేమం
తర్కించ గోపన్న కీర్తి
తహసీలు శిస్తు దూపార్తి!

* * *

ఆకాశమున ఎగురనిమ్ము
అణువు గుండెలు చీల్చనిమ్ము
లోకాలు కనిపెట్టనిమ్ము
రాకెట్లు పంపించనిమ్ము
లోకేశునే గెలువనిమ్ము
లోగుట్టు తెలుసుకొననిమ్ము
ఏకాలమందు మగవాడు
ఇంతిహృదయము తెలియ
లేడు.

* * *

కాలు కదపని బస్సురూటు
గర్భగుడిలో ట్యూబులైటు
ఆలయము నేడు ఆఫీసు
అర్చనకు ఇవ్వాలి ఫీజు
క్వాలిటీ పాలిటీ రూల్సు
కాంటీనులో రాళ్ళమిల్సు
చాలపెరిగెడి ఎర్రటేపు
సర్వేశునే కట్టనోపు.

* * *

'వీపులో అరసున్న ఉందా?'
'వ్రెశకటము లెక్క
తుందా?'
'ఆ పదం వ్యుత్పత్తి ఎల్లా'
'అన్యదేశ్యం మనకు జిల్లా?'
ఈ పగిది చర్చించువాళ్ళు
ఇతరులకు 'పద'పిచ్చివాళ్ళు
వ్యాపకం వ్యాకరణవృత్తి
జ్ఞాపకాలకు కొంతనత్తి.

* * *

అవు చల్లని దైవమాయె
అంబోతు దాని మగడాయె
లావు అల్లరికోతికూడ
లంకకాల్చినవాడి నీడ
చావచంపెడి నాగుపాము
శక్తిహీనులు నోచునోము
ఈవిధపు భక్తి పొడసూపి
ఇలమనుజుడే మనకుపాపి.

* * *

పలకరించే శక్తిలేక
పొడించు తనకనులబాకా
వెలది ఇంటికి వెళ్ళ నుస్తి
వీధిలో తిరిగేను గస్తీ
వలపులోపడ్డ కుర్రాళ్ళు
వాడకట్టుకు గొప్పమేళ్ళు
కలికిఉండే ఇంటిచుట్టు
కాపలా పదిమందిపెట్టు. *

"కులపోడే... తాతగారింట్ పాలికాపు" అంది నాగమ్మ ఏడుస్తూనే.

"గరిడీసాము నేసిన కనకయ్యేనా" అని తల్లిదండ్రులిద్దరూ ఆత్రంగా ఏక కంఠంతో అడిగారు. అవునని తలూపింది నాగమ్మ.

వెంటనే బయలుదేరాడు నాయుడు కర్ర పుచ్చుకుని. నాగమ్మకు నెలల్ల ప్రారంభమయ్యాయని ఆ రోజే తెలిసింది వారికి.

• • •

బారెడు ప్రొద్దు మిగిలి ఉండగానే దుక్కి చాలించాడు కనకయ్య. కాలువలో గిత్తలను కడిగి భుజాన నాగలేసుకుని పదాలు పాడుకుంటూ మెల్లగా ఇంటిదోవ పట్టాడు కనకయ్య. దూరాన ఉన్న గూటికి నేరుకోవాలనే తొందరలో ఒంటికాకి శీఘ్రంగా పరుగెడుతున్నది. భయం భయంగా అరుచుకూత పెడుతున్నది.

వెనుక అడుగుల సవ్వడయింది. గతుక్కుమన్నాడు కనకయ్య. వెనక్కి చూసి "ఇంతేప్పుడు ఏటికెళ్తున్నావ్ మావా?" అన్నాడు.

"నీకోసమే" అన్నాడు నాయుడు.

"నాతో ఏంపని పడింది మావా... ఇంతేప్పుడు?" ఆశ్చర్యపోయాడు.

"తర్వాత సెప్తా. వెంటనే బయలుదేరు" అన్నాడు నాయుడు కోపం, విసుగు ధ్వనించిన స్వరంతో. సహజంగా నాయుడంటే ఉన్న గౌరవం, భక్తి వల్ల మరేమీ జవాబివ్వకుండా తిన్నగా ఇంటవద్ద నాగలి వదలి నాయుడి వెనుక వెళ్లాడు.

• • •

కనకయ్య అగ్నిపర్వతంలా మండిపోయాడు ఆ మాట విని. పెదనాయుడు గుండె ద్రవించిపోయేలా ఏడ్చాడు పరువు కాపాడమని. కనకయ్య ఆ మాటలు వింటూ ఆశ్చర్యపోయాడు.

"అబద్దం ఆడకు మావా. ఆ రేతిరి చింత తోపులో నువ్వు నన్ను కలుసుకోలేదూ?... నామీద ఒట్టేసి చెప్పు..." అంది నాగమ్మ కనకయ్య కాళ్లమీదపడి ఏడుస్తూ.

కనకయ్య కొంచెంసేపు మౌనంగా ఉండి, కొంతసేపు పోయాక "ఏం మావా ఈ రంకు తనాన్ని నానెత్తిన రుద్దేదానికేనా ఈడకి ఈడ్చుకొచ్చినావ్?" అన్నాడు మండిపోతూ.

"గాడిదకొడకా, చేసిన పని చాలక రంకుతనం అంటగడ్తావా?... నిన్నీపట్నాన సంపేసినా పాపముందిరా!" అని కర్రెత్తాడు నాయుడు.

"అయ్యో, నా పసుపుకుంకుమ రాల్చేస్తావా?" అని భోరుమంది నాగమ్మ.

"దాని మొగం సూసి ఊరుకున్నానుగాని లేకపోతే నీ పుచ్చె వెయ్యి చెక్కలు చేసిపోదును" అన్నాడు నాయుడు కర్ర నేలకేసి కొడుతూ.

"నీ కూతురు ఎవుడితోనో కులికి నామీద కొట్టేస్తే, నాకేం చేతరాదనుకున్నావు గావాల?" అన్నాడు కనకయ్య ఉదాసీనంగా.

# అమ్మ తల్లి

"ఇదుగో కనకయ్యా, మర్యాదగా చెప్తున్నా నినుకో. నా కూతురి మానం చెరిచినట్టే మెళ్లో తాళికూడా కట్టు. పెదనాయుడి అల్లుడివనిపించుకో. అలా చేయకుండా, పిల్ల నేలుకోనని, ఎలా బతగ్గలవో నేను సూస్తాను. రేపేపాటికి పిల్లదాని మెళో తాళి కట్టకపోయావా నీకు భూమ్మీద మరి మెతుకులు లేనట్టే. జాగ్రత్త" అని నాయుడు ఖండితంగా చెప్పివేశాడు.

ఊళ్లో వాళ్లంతా చెవులు కొరుక్కున్నా లెఖ్కచేయక కూతురి పెళ్లి అయిందనిపించుకున్నాడు నాయుడు. నాగమ్మని కనకయ్యతో పంపివేస్తూ "పిల్లదాన్నేమైనా ఒంపి బెట్టినట్టు చెవిని పడిందా ప్రాణాలు దక్కవ్... వెళ్ల" అని కనకయ్యను మరీ హెచ్చరించాడు.

• • •

ఉత్తరాది దిక్కునుంచి వీస్తున్న తుఫాను గాలికి పెద్ద పెద్ద చెట్లు ఊగిపోతూంటే, చెట్టుమీద కట్టుకున్న గూడు కింద పడిపోగా, పిల్లలకోసం ఆరాటపడుతూ, కావు కావుమని గొంతు చించుకుంటున్నది కాకి. ఆకు కొక పిందె చొప్పున వేలంవెర్రిగా కాసిన మామిడి తోటను కొనుక్కున్న 'రెల్లివాడు' రాలిపోతున్న కాయలను చూస్తూ ప్రాణాలు వదిలివేయబోయి, కన్నీళ్లు కార్చాడు గుండె బాదుకుంటూ.

భూమి భుగభుగలాడి రాళ్లుకూడా కరిగిపోయే వేసవికాలంలో రైతులు చక్రవాక పక్షుల్లా ఆకాశంకేసి కోరలెత్తి ఆరాటంగా చూస్తూ గాలికి పారిపోతున్న నల్లని కారు మబ్బులను చూసి రక్తాన్ని కన్నీరుగా కార్చారు.



హృదయంలో వదనం

చిత్రం—టి. జి. చౌదరి (మౌక్తికపురం)

భూమ్మీద పచ్చికంతా పండిపోయి, ఎండిపోగా, బీడు నేలమీద మిగిలి ఉన్న మంటిగడ్డలను నాకుతున్న 'బక్కల్ని' చూసి జాలిపడి కనకయ్య కొండదరి చిట్టడివిలోకి తోలుకువెళ్లాడు మేపుకోసం.

బాగా గాలి వీచాక కరువువాన భూమ్మీద రాలేసరికి పశువులు ఇంటివైపు మళ్లాయి. కాని, కనకయ్యమాత్రం కదలలేదు. నిర్మానుష్యమైన అడవి మధ్య అమ్మతల్లి పాదాలచెంత కూర్చుని పిచ్చివానిలా తన గోడంతా చెప్పుకుని విలపిస్తున్నాడు. అస్పష్టంగా తనలో తనే ఏదో గొణుక్కుంటున్నాడు. "నువ్వు సత్తెమయిన తల్లివమ్మా! నీ కాళ్లకాడ నచ్చిపోతాను. నేను సచ్చిపోయేముందు దాన్ని నీకు బలేసి మరీ సచ్చిపోతాను. నన్ను చమించు తల్లీ!" అని అనుకుంటూ లేచి మెల్లగా తన ఊరు వైపుకు నడవటం మొదలెట్టాడు.

చీకట్లో ఒంటరిగా బయలుదేరిన కనకయ్య దూరాన్నుంచి ఎవరో తన వైపు పరుగు పరుగున రావడం గుర్తించాడు.

"ఇదేటన్నా... ఇంత పొద్దెక్కిందాకా ఎక్కడున్నావ్... ఊరంతా నీ జాడకోసం రొప్పేసినామనుకో" అన్నాడు రామయ్య ఉత్సాహంగా.

"ఆఁ..." అన్నాడు కనకయ్య పరధ్యానంగా.

"ఏటి కత అని అడగవేటన్నా?" అన్నాడు రామయ్య అదోక రకంగా నవ్వి.

"ఆఁ ఆఁ. అసలింతకీ ఇంత ఉరుకులేసుకో నెందుకొచ్చినావో?" అన్నాడు కనకయ్య పేలవంగా నవ్వుతూ.

"సెప్పుకో సూద్దాం..." అన్నాడు రామయ్య.

"అబ్బబ్బ... ఇసిగించక చెప్పు తమ్ముడూ" అన్నాడు కనకయ్య చిరాగ్గా.

"నీకు కొడుకు పుట్టాడన్నా. మీ మావ కబురుపెట్టాడు."

కనకయ్య నిప్పులు కక్కే కళ్లతో రామయ్య వైపు చూసి "ఎవుడు చెప్పిండ్రా ఆడు నా కొడుకని.... ఫో యిక్కణ్నించి—మళ్లీ యెవుడన్నా యీ మాటంటే ఆడి రక్తం తాగుతాను" అన్నాడు పిచ్చివానిలా అరుస్తూ.

రామయ్య రాసీలా నిలుచున్నాడు. కనకయ్య అక్కడే బురదలో చతికిలబడిపోయి జుత్తు పీక్కుంటూ ఏడవటం మొదలెట్టాడు.

"ఆదేటన్నా... నావల్లేమైనా తప్పయితే ఛమించన్నా. నీ కాళ్లమీద వడ్తాను" అన్నాడు రామయ్య తప్పుచేసినవానిలా బాధపడుతూ.

"తమ్ముడూ... నేను పిచ్చైపోయాను. ఆ ది నన్ను పిచ్చోణ్ణి చేసింది. నా మాటల కేమనుకోబోకు..." అని మళ్లా ఏడవటం మొదలెట్టాడు.

"ఇదంతా నావల్లే జరిగిందన్నా. నేనే..." అని రామయ్య ఇంకా ఏదో అనబోయేలోపునే కనకయ్య కల్పించుకుని "నువ్వేటి చేస్తావులే తమ్ముడూ. నేనేదో పంతొసిస్తానుకున్నావ్..."

పోనీలే నువ్వింటికెళ్ళు" అన్నాడు కనకయ్య ముక్కు చీదుకుంటూ.

"నువ్వూ రా కలిసి పోదాం" అన్నాడు రామయ్య.

"నేను ఇంటికి రాలేను తమ్ముడూ" అన్నాడు కనకయ్య.

"అదేమిటన్నా ఆ మాట... పద మా ఇంటికి రా పోనీ" అని తీసుకువెళ్ళాడు రామయ్య.

దారిలో చాలావరకు ఎవరూ మాట్లాడ లేదు. కొంతసేపు పోయాక రామయ్య ముఖం లోకి చూస్తూ "కనకయ్య బతుకు కాలిపోయింది తమ్ముడూ" అన్నాడు కనకయ్య.

"అదేంమాటలన్నా తప్పుమాటలు" అని మందలించాడు రామయ్య.

"కానీలే ఎంతయినా ఆ పత్తేమయిన తల్లి యీళ్ళపని పట్టక మానదులే" అన్నాడు నిట్టూరుస్తూ.

* * *

పది రోజులు గడిచినా పెళ్ళాం మొగ మైనా చూడటానికి రానందుకు కనకయ్య మీద అసహ్యం వేసింది నాయుడికి.

ఒకనాడు నాగమ్మ కళ్ళలో నీళ్ళు చూసి గాభరాపడుతూ "అదేటే అమ్మీ కళ్ళ నీళ్ళెం దుకు?" అన్నాడు నాయుడు.

"ఏం లేదులే అయ్యా" అని మాట మార్చ బోయింది.

నాయుడూరుకోక "నాకు తెలుసులే తల్లీ. ఆ యెదవ ముండాకొడుక్కి కోటి కబుర్లయినా పంపాను రమ్మని. అయినా కోరి దొంగముండాకొడుకుని చేసుకుని మళ్ళా ఏడు స్తావేం? మమ్మల్నికూడా ఏడిపించేదానికా?" అన్నాడు నాయుడు వ్యథిత హృదయంతో.

"ఏం వమందో ఏటో...... అయినా అలా తిట్టకయ్యా" అంది నాగమ్మ కాస్త కఠినమైన స్వరంతో.

"అలా యెవకేమకొచ్చినచేతనే ఆడింకా బతికున్నాడు. లేకపోతే ఆ రోజే ఆడ్ని చీల్చే ద్దును" అన్నాడు కసిగా.

"నేను ఇక్కడ ఉండటానికి యిష్టం లేకపోతే సెప్పు. ఈ రోజే నేను మా ఊరెళ్లిపో తాను... ఇలా నా మొగుణ్ణి తిడితే నన్ను తిట్టి నట్టు కాదూ?... నాకూ ఉంది పౌరుసం... నేనూ నీ కూతుర్నే" అని నాగమ్మ గబగబ అనేసి లోపలికి వెళ్ళిపోయింది.

నాయుడు విశ్చేష్టుడైనాడు.

కొంతసేపు పోయాక తేరుకుని, ఏదో ఆలోచిస్తూ కండువా భుజాన వేసుకుని వీధి లోకి బయలుదేరాడు. ఊరు దాటి బయటికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న మనిషిని చూసి గతుక్కుమన్నాడు. గుబురుగా పెరిగిన గడ్డం, లోతుకుపోయిన కళ్ళు, పీక్కుపోయిన దవడలు చూసి కొంతసేపు తడబడి కనకయ్యేనని గుర్తించి తుపుక్కున ఉమ్మేశాడు నాయుడు.

కనకయ్య నాయుడికెదురుగా వచ్చి కొంచెం సేపు ఆగి "రేపు దాన్ని తీసుకుపోతాను" అన్నాడు నిర్లక్ష్యంగా.

"ఎక్కడికి?" అన్నాడు నాయుడు.

"యమధర్మరాజు దగ్గరికి" అన్నాడు కనకయ్య ఎటో చూస్తూ.

"ఒళ్ళు దగ్గిర పెట్టుకుని వాగు" అన్నాడు నాయుడు ఉక్రోషంతో.

"ఆమాటకేంలే... ఇంతకీ దాన్ని పంపు తావా లేదా?"

"కట్టకట్టుకుని ఏట్లో దూకండి. ఎవుడి క్కావాలి?" అన్నాడు ఏవగింపు కనపరుస్తూ నాయుడు.

కనకయ్య గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు వచ్చినదారినే.

* * *

కోడి కూసేవేళకింకా మునుచీకటి మిగిలి ఉంది. తూరుపు వైపున కొండల నడుమ కుంకుమరంగు రేగినట్టున్నా లోకమంతా ఇంకా మసకచీకట్లోనే ఉంది. మంచి వేసవికాలం కావటంచేత తెల్లవారుఝామున చల్లనిగాలి వీస్తున్నది. పల్లె అంతా హాయిగా నిద్రపోతు న్నది నిర్భయంగా. రచ్చబండ మర్రిచెట్టు ఆకుకొక పిట్ట వట్టి తెల్లవారుతుందనగానే, కిలకిల మంటూ రెక్కలు విప్పుకుని, రివ్వు మంటూ ఎగిరిపోతున్నాయి.

నాగమ్మ మేలుకొంది. ఆ రోజు తనను భర్త వచ్చి తీసుకువెళ్ళతాడని తెలిసి మనసులో ఉప్పొంగిపోయింది. చీకటినే లేచి పసిపిల్లవాణ్ణి గుండెల కదుముకుని ముద్దు పెట్టుకుంది; పది రోజుల బాలింతరాలు నాగమ్మ. తన వస్తువు లన్నీ సర్ది పెట్టుకుని స్నానంచేసి పొద్దెక్కి లోకాన పడుతున్న సూర్యుడికి దండంమొక్కి సిద్ధంగా కూర్చుంది నాగమ్మ భర్తకోసం ఎదురుచూస్తూ.

బారెడు పొద్దెక్కాక కళ్ళముందు వెలుగులా మెరిసిన కనకయ్యను చూసి కౌగలించుకో బోయినంత చేసి పిల్లవాణ్ణి అందించింది. చటుక్కున రెండడుగులు వెనక్కువేసి ముఖం మరొక వైపుకు తిప్పుకున్నాడు కనకయ్య. నాగమ్మ నిలువునా నీరయింది. కళ్ళనిండా నీళ్ళు నిండుకున్నాయి.

"నేనేం తప్పు చేశానని నన్నిలా యింప బెడుతున్నావ్. ఇలా చేసేకన్నా ఒక్క కత్తి వేటుతో నంపే... నాకింక బతకాలని లేదు" అంది నాగమ్మ కళ్ళు తుడుచుకుంటూ.

కనకయ్య నిర్లక్ష్యంగా "పోదాం పద— ఆలాగెల్లి అమ్మతల్లి గుడికాడ మొక్కు చెల్లించుకోవాలి" అన్నాడు చేతిలో వేళ్ళాడు తున్న కోడిపిల్లను చూపించి.

"మొక్కేం?" అంది నాగమ్మ ఆశ్చర్య పోతూ.

"నువ్వూ నంటోడూ బతికి బాగుంటే బలిస్తానని మొక్కుకున్నాను" అన్నాడు కనకయ్య.



తిరుపతి మొక్కులు

చిత్రం—కె. ధర్మారావు (మద్రాసు-17)

"అయితే తొందర్ని పోదాం పద మావాఁ" అని బయల్దేరింది.

"మరింక కనపడం కదా... మీ అయ్యకీ అమ్మకీ సెప్పేసి రా" అన్నాడు కనకయ్య.

"తుథు! ఆళ్ళని అమ్మ అయ్య అని సెప్పుకోడానికే సిగ్గు" అంది నాగమ్మ అస హ్యంగా.

కనకయ్య మరేం మాట్లాడకుండా నడి చాడు భార్యతోసహా. చాటునుండి ఇదంతా గమనిస్తున్న నాగమ్మ తల్లి తండ్రులు మనసు లోనే మగ్గిపోయారు.

* * *

చిట్టడివి మొగన కోడెదూడలు రెండు మేత మాని పోటీలు పడుతూంటే నాగమ్మ వాటిని చూసి నవ్వుకుని "మనూరు మంద పశువు లొచ్చినట్టున్నాయి. రామయ్యమావ తోలుకొచ్చివాడు గావాల?" అంది. కనకయ్య వినురువ జోగిపోతూ నడుస్తున్నాడు. నాగమ్మ గతుక్కుమని "అదేమిటి మావాఁ తాగినోడిలాగ" అంది గాభరాగా.

"తాగితేనేం తప్పా? అయినా ఇయ్యేళ అవసరమయింది... నడు నడు గుడిదగ్గిర కొచ్చినట్టుంది" అన్నాడు కనకయ్య అవక తవగ్గా.

"సారాయి తాగితే శరీరం పాడవుద్ది మావాఁ" అంది బాధగా.

"మంచోడు చెడ్డోడవాలంటే ఇదేనే మందు పిల్లా. గుడికాడి కొచ్చేసినాం... ఆణ్ణి దూరంగా పడుకోబెట్టి తల్లికి దండం మొక్కుకో."

కనకయ్య కళ్ళు చింతనిప్పుల్లా మెరిసి పోతున్నాయి.

నాగమ్మ సత్తెమయిన తల్లి ముందు సాష్టాంగపడి "అమ్మా..." అంటూ బాధగా

# వారఫలాలు

**23-10-63 మొదలు 29-10-63 వరకు**

## మేషం

**(అశ్వి. భర. కృత్తి 1 పా.)**

పరిస్థితులు అనుకూలించి తలచిన పనులు సుముఖంగా నెరవేరుతవి. ధనసముపార్జనకై చేయు ప్రయత్నములందివచ్చి పైగల భారం కొంతవరకు తొలగిపోతుంది. కళత్రవర్గ బంధు మూలకముగను, భూగృహ వసతులనుండి కొందరికి ఆదాయము సమకూరుతుంది. ప్రస్తుతం ఉద్యోగ వ్యాపారాలలో ఆశించినంతగా ప్రయోజనం కనుపించదు. ఎప్పటికప్పుడు ఏవో మార్పులు అవసరమవుతుంటవి. మధ్యవర్తుల ద్వారా వ్యావహారిక సమస్యలు పరిష్కారానికి వస్తవి. ప్రస్తుతం మీ ఆరోగ్యం అంత బావుండక పోవచ్చు. బంధుమిత్రుల రాకపోకలతో, శుభముల గూర్చిన ఖర్చులతో కుటుంబ భారం పెరుగుతుంది. శుభవార్తా శ్రవణం. శుభములగూర్చి ప్రయాణం. ప్రయాణమూలక కార్యసిద్ధి. శుభసంతోష కార్యాలు నెరవేరుతవి.

## వృషభం

**(కృత్తి 2.3.4 పా.. రోహి. మృగ 1.2 పా.)**

తొందర పనికిరాదు. యదార్థం మాట్లాడినా ఇతరుల దృష్టిలో విరుద్ధంగా తోచగల సమయం. హాస్యప్రసంగాలకు హద్దులు అవసరం.

పరస్పర భేదాభిప్రాయాలతో కుటుంబ విషయాలు కొంచెం చీకాకుపరుస్తవి. కాని మీ మాటకు ఎదురు ఉండదు. శుభసంతోష కార్యాలు నెరవేరుతవి. ఉద్యోగ వ్యాపారాలన్నీ యధాక్రమంలో గౌరవప్రదంగా సాగిపోతుంటవి. ఎదురుచూస్తున్న ఆదాయం అందివచ్చి

**పెద్దిభొట్ల కోటయ్యశాస్త్రి**

అవసరములు తీరుతవి. స్థలచలనాది మార్పుల గూర్చిన యోచనలు సాగుతవి. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొంటూ ఉండాలి. ప్రయాణాలలో జాగ్రత అవసరం.

## మిథునం

**(మృగ 3. 4 పా.. ఆరు. పున 1. 2. 3 పా.)**

ఇంతకుముందుకన్నా మీ పరిస్థితి అన్ని విధాలా మెరుగ్గా ఉంటుంది. వృత్తికి సంబంధించిన పనులలో మీ ఆలోచనలు, మీ శ్రమ ఫలిస్తవి. సాంఘిక, వ్యావహారిక రంగాలలో మీ మాట విలువ పెరుగుతుంది. సజ్జనస్నేహం, పెద్దల సానుభూతి, ఇతర ప్రదేశాలలో గౌరవ ధనలాభములు సమకూరుతవి. సాహితీమార్గాలలో ముందుకు పోగలుగుతారు. రాబడి, ఖర్చులుకూడా విశేషంగా ఉంటవి. కుటుంబంలో శుభములు కూడివచ్చి శుభసంతోష కార్యాలు నెరవేరుతవి. ఉద్యోగములలో ఉన్నత స్థితి అందుకునే సమయం. అట్టి ప్రయత్నములకు అనుకూలం. అధికారుల ఆదరణ లభిస్తుంది. వ్యాపారంలో మీ ధైర్యం ఫలిస్తుంది.

## కర్కాటకం (పున 4 పా.. పుష్య. ఆశ్లే.)

ప్రజాహిత కార్యకలాపాలను అనుసరించి కొంత శ్రమను ఎదుర్కొనవలసి వస్తుంది. విరోధులు కల్పించే చిక్కులను ధైర్యంగా ఎదుర్కొంటూ క్రమంగా ముందుకు పోగలుగుతారు. దైవికంగా జరిగే మార్పులు మీ అనుకూలతకు మార్గములవుతుంటవి. అనేక సందర్భాలలో మీమాటకు గౌరవం, వ్యవహారానుకూలం లభిస్తవి. ఉన్నత ఉదార భావాలతో మీ విద్యా వ్యాసంగములు ముందుకు సాగి, పేరు ప్రతిష్ఠలు సమకూరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో శత్రుత్వం కనుపిస్తున్నా మీ స్థితికి ఎట్టి భంగమూ వాటిల్లదు. పైగా మరికొంత బలపడుతుంది. అప్పో, ఆదాయమో సమయానికి చేతికందుతూ అవసరములు తీరుతవి. బంధుమిత్రులతో కలిసి శుభసంతోష కార్యాలలో పాల్గొంటారు.

## సింహం (మఖ. పూ.ఫ.. ఉ. ఫ. 1 పా.)

మీ ఓర్పుకు, మీ శ్రమకు తగిన ఫలితం పొందుతారు. వ్యవహారానుకూలం, న్యాయం సమకూరుతవి. విరుద్ధభావం కలవారు కూడా ఈ సమయంలో మీమాటను గౌరవించి, మీమార్గాన్ని అనుసరిస్తారు. మిత్రులవల్ల మేలు సమకూరుతుంది. సంతోషవార్తలు అందుతవి. ఉద్యోగ వ్యాపారాలు గౌరవప్రదంగా సాగిపోతవి. లలిత కళలలో పరిశ్రమ చేయువారికి వారివారి ఆశయములకు, అభిరుచులకు తగిన అవకాశములు లభిస్తవి. బంధుమిత్రుల రాకపోకలతో, శుభసంతోష కార్యాలతో కుటుంబ భారం పెరుగుతుంది. ఏదో విధంగా సమర్థించుకొంటూ ముందుకు పోగలుగుతారు. పెద్దల ఆరోగ్యం అంత బావుండక పోవచ్చు.

## కన్య

**(ఉ. ఫ.2.3.4 పా.. హస్త. చిత్త 1. 2 పా.)**

కొంత శ్రమతోచినా, నలుగురినీ కూడగట్టు

**(తరువాయి 58 వ పేజీలో)**

# అమ్మ తల్లి

మూలిగింది ప్రాణాన్ని కూడదీసుకుని. పసిపిల్లవాడు కెవ్వుమన్నాడు. కనకయ్య పిచ్చివానిలా వికృతంగా నవ్వాడు. ఆమె శరీరంలో మంచి కత్తి నిర్లక్ష్యంగా ఊడబెరికి తన గుండెలో పిడివరకూ దించుకుని బాధతో అరుస్తూ నేల కూలాడు కనకయ్య. వెచ్చని రక్తం చిమ్మింది అమ్మతల్లి పాదాలకు పారాపెడుతూ. భూదేవి ఎఱ్ఱని రంగు పూనుకుంది.

అడవి మొగన పశువులను మేపుకుంటూ అమ్మతల్లికి దండం మొక్కాలని వచ్చిన రామయ్యకు రక్తపుమడుగులో గిలగిల తన్నుకుంటూన్న కనకయ్య కనిపించాడు.

రామయ్య కళ్లు తిరిగి తూలిపోబోయి తేరుకుని "కనకయ్యా, ఏటీ అన్నేయం? ఇంతొటి గోరం సేసినావేటన్నా?" అని కనకయ్యమీద పడి గొల్లుమన్నాడు పసిపిల్లవాడిలా.

"పాపిష్టి మడుసులు కలకాలం బతకరు తమ్ముడూ" అని హీనంగా మూలిగాడు కనకయ్య ప్రాణాన్ని కూడగట్టుకుంటూ.

"అయితే నన్నెందుకు సంపెయ్యలేదన్నా? ఈ పాపం నేనే చేశాను... ఆ రేతిరి కటిక చీకట్లో నీ పేరుమీదుగా నేనే నాగమ్మ మానం చెరిచాను. నన్ను ఛమించన్నా. ఇంత అన్నేయానికి పూనుకుంటావని తోస్తే అప్పుడే సెప్పేద్దును" అని రామయ్య గుండె బాదుకున్నాడు.

"ఆఁ..!!" అని ఆఖరి శ్వాస వదిలాడు కనకయ్య.

కనకయ్య గుండెలోని కత్తి ఊడబెరికి తన గుండెల కానించుకుని అమ్మతల్లిని ప్రార్థిస్తూ పొడుచుకోబోయాడు, రామయ్య.

పసివాడు కెవ్వుమన్నాడు.

రామయ్య కత్తి విసిరివేశాడు.

రెండు చేతులతోనూ పిల్లవాణ్ణెత్తుకుని తన ఊరి వైపుకు పరుగులెత్తాడు.

అమ్మతల్లి ఉలకనూ లేదు; పలకనూ లేదు. ★